తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
9 ఫిబ్రవరి 2026
పేజీలు : 08
Follow :

# బీఆర్ఎస్ పాపాల ఊబిలో కూరుకుపోయింది

- టెలిఫోన్ ట్యాపింగ్ తో వందల కోట్లు దోచుకున్నారు
- పార్టీ ఎకౌంట్ లో 1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము
- వ్యాపారులను బెదిరించి భూములను రాయించుకున్నరు
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బొమ్మ, బొరుసు లాంటివి
- వారి మాటలు నమ్మితే ఆగమవుతాం
- భూపాలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఎగరవేయాలి
- బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ పాపాల ఊబిలో కూరుకుపోయింది.. టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసి వందల కోట్లు దోచుకున్నారు.. బీఆర్ఎస్ పార్టీ ఎకౌంట్ లో 1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము.. వ్యాపారులను బెదిరించి భూములను రాయించుకున్నారు.. చేసిన పాపాలు ఊర్కే పోవు.. బీఆర్ఎస్ అంటే బ్లాక్ మేల్ రాజకీయ సమితి అంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు దర్శించుకున్నారు.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):



## ఓట్ల లెక్కింపు పారదర్శకంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటిస్తూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అత్యంత పారదర్శకంగా, సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద వర్ధన్నపేట రైతు వేదికలో కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ల కు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తిసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజేంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని తెలిపారు. సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు. కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజేంట్లగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. ఉదయం 8 గంటలకు మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభించాలని అన్నారు. కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటు లెక్కింపులో ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ , ఎన్నికల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీళ్లు రాక రైతన్నల తిప్పలు

- నల్లకాలువ,సోమికాలువ నీళ్ళు కోసం రైతన్నల ఇక్కట్లు
- నీళ్ళ కోసం ఎదురుచూపులు
- భారీగా గండిలు వచ్చే కొన్ని నీళ్ళు పక్కదారి
- అధికారులకు చెప్పిన ప్రయోజనం లేదు

ములుగు/వెంకటాపూర్, ఫిబ్రవరి08 (జనంసాక్షి): వెంకటాపూర్ మండలం లోని రామప్ప చెరువు ఆనకట్ట కింద సోమికాలువ, నల్ల కాలువ నీళ్ళ ద్వారా వెంకటాపూర్, నల్లగుంట,లక్ష్మీదేవి పేట, ఎల్లారెడ్డి పల్లె,పాలంపేట, రామాంజపూర్ తో పాటు పలు గ్రామాల రైతులు ఆధారపడి రెండు కాలువ కింద పంటలను పండిస్తారు. ప్రధాన కాలువకు మరమ్మతులు కింద 21 లక్షలతో నల్లకాలువ కు మరమ్మతులు కూడా చేశారు. అయినా కాలువలను పట్టించుకునే అధికారులు లేక పోసిన నారుమడులు, పొలాలు ఎండి రైతులు మిగతా 4లో..

# లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

- ఫిబ్రవరి 12న జరిగే సమ్మెతో కేంద్ర ప్రభుత్వం దిగి రావాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి




**ఏటూరునాగారం, ఫిబ్రవరి 08(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్ లో జరిగిన ములుగు జిల్లా జనరల్ బాడీ సమావేశం లో కాసు మాధవి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి వాటి స్థానం లో 4 లేబర్ కోడ్స్ నీ తీసుకు వచ్చి కార్మికుల హక్కులను హరిస్తుందని, సంఘం పెట్టుకునే హక్కు లేకుండ చేస్తుందని, సమ్మెలు చేయటానికి విలు లేకుంట చట్టాలను మార్చేశారని పూర్వం కార్మిక నాయకులు పోరాడి సాధించు కున్న చట్టాలను మార్చి యాజమాన్యం కు ఇపయోగపడే పద్ధతుల్లో మార్పు చేసారని మోడీ కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, ప్రశ్నించే వారిపై నిర్బంధాలు పెంచేందుకు చట్టాల మార్పు అని వారు మాట్లాడుతూ అన్నారు. 8గంటల పని విధానం పోయి 12 గంటలు పని తీసుకు వచ్చారని ఎవరి ప్రయోజనం కోసం పని గంటలు పెంచారో మోడీ సమాధానం చెప్పాలని వారు మాట్లాడుతూ అన్నారు. 12న దేశ వ్యాపితంగా జరిగే సమ్మె లో కార్మికులు కర్శకులు, స్కిం వర్కర్లు పాల్గొని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కార్మికులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలపాలని వారు మాట్లాడుతు అన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు అధ్యక్షత వహించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎండీ దావుద్, సీఐటీయూ నాయకులు కట్ల నరసింహాచారి, మల్లారెడ్డి, మడే రవి, మడే శ్రావ్య, పూనెం రత్నవతి, వెంకటనరసమ్మ, ప్రవీణ్, పాపా, యాకూబ్, బొగ్గు సరిత తదితరులు పాల్గొన్నారు.

## కొప్పూర్‌లో క్రికెట్ జట్టు విజయం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లు ఆదివారం ఉత్సాహభరితంగా ముగిశాయి. గ్రామ యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో పరిసర ప్రాంతాల జట్లు పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పాయి. ఈ టోర్నమెంట్‌కు కొప్పూర్‌కు చెందిన క్రికెట్ జట్టు సభ్యుడు గద్ద రఘు తన వంతు సహకారంగా రూ.20,000 విరాళంగా అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు మాట్లాడుతూ, జట్టు సభ్యునిగా రఘు అందించిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. యువ క్రీడాకారులకు ఆయన అందిస్తున్న ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోందన్నారు. పోటీల్లో కొప్పూర్ క్రికెట్ జట్టు విజేతగా నిలిచి ఫస్ట్ షీల్డ్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంపై గద్ద రఘు స్పందిస్తూ తమ జట్టు విజయం సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో క్రీడలను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, క్రీడాభిమానులు పాల్గొని విజేతలను అభినందించారు.

## ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** బిఆర్ఎస్, బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు అభ్యర్థి మడికొండ కవిత చెంగల్ రావు గెలుపు కోరుతూ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల వల్ల పరకాల పట్టణం అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తు న్నామన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చూపి స్తానని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవ ద్దని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దా మని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

## ఆడెల్లి ఆలయంలో అంబులెన్స్ సేవలు



**సారంగాపూర్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** ఆడెల్లి ఆలయానికి నిత్యం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజల కి అత్యవసర సేవలు కోసం అడెల్లి టెంపుల్‌లో ఆదివారం అంబులెన్స్ ని స్పెషల్ కేటాయించారు. చిన్న ప్రమాదం జరిగిన సేవలు ఉపయోగించాలని ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ సాగర్ ,పైలట్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పీఎల్ విజేత సింగరేణి రాయల్ వారియర్స్ జట్టు




**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ ప్రీమియర్ లీగ్(ఎన్పీఎల్) సీజన్-1 క్రికెట్ పోటీల్లో సింగరేణి రాయల్ వారియర్స్ జట్టు విజయం సాధించింది. నస్పూర్ న్యూనాగార్జున కాలనీ సింగరేణి ప్రాణహిత స్టేడియంలో ఈనెల 1న ఈ పోటీలు ప్రారంభం కాగా, ఆదివారం జరిగిన ఫైనల్ పోరుతో సీజన్-1 ముగిసింది. లీగ్ దశ నుండి అత్యంత ప్రతిభా కనబర్చి ఎలిఫెంట్ జట్టు,సింగరేణి రాయల్ వారియర్స్ జట్టు ఫైనలు చేరుకున్నాయి. ఆదివారం సాయంత్రం జరిగిన ఫైనల్ పోటీ హోరా హోరీగా జరిగింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న సింగరేణి రాయల్ వారియర్స్ జట్టు ఎలిఫెంట్ జట్టును నిర్దేశిత ఓవర్లలో 99 పరుగులకే పరిమితం చేయగా,లక్ష్య చేధనలో బ్యాటింగ్కు దిగిన సింగరేణి వారియర్స్ జట్టు ఎక్కడ తడబడకుండా విజయతీరాలకు చేరింది. విజేతకు రూ.50వేల నగదు, ట్రోఫీతో పాటు క్రీడాకారులకు వ్యక్తిగత షీల్డు అందజేశారు. రన్నర్గా నిలిచిన ఎలిఫెంట్ జట్టుకు రూ.25వేల నగదు,ట్రోఫీతో పాటు వ్యకిగత్త షీల్డు అంద జేశారు. టోర్నీలో అత్యంత ప్రతిభా కనబర్చిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ పీఎల్-1 ఆర్గనైజర్స్ గడ్డం సాయి,లడ్డ సాయి, ఎర్ర సంతోష్,సాగర్,జగన్,సోము,ధృవ సాయి,మంగేష్, డానియల్, వెంకట సాయి,సీనియర్ క్రీడాకారులు సంతోష్ నాయక్,కోడం రవి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి...!

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన సింగారపు రాజ్ కుమార్(42) తన భార్య రమ్యతో కలిసి నర్సంపేటలో నివాసం ఉంటూ బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో వంట పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాజ్ కుమార్ పెద్దనాన్న కృష్ణమూర్తి ఇటీవల చనిపోగా నిన్నటి రోజున శనివారం ఐదవ రోజు కార్యక్రమానికి తన ద్విచక్ర వాహనంపై తన భార్య రమ్యతో కలిసి తోపనపల్లి గ్రామానికి ఉదయం వెళ్లి తిరిగి రాత్రి నర్సంపేటకు వస్తున్నాడు. అమీన్ పేట గ్రామానికి వచ్చేసరికి టాటా ఆల్ట్రా వ్యాన్ ను డ్రైవర్ మేక బిక్షాలు నిలిపి ఉంచగా దాని వెనకాలే వస్తున్న రాజ్ కుమార్ ద్విచక్ర వాహనంకు ఆల్ట్రా వ్యాన్ తగిలింది. దీంతో రాజ్ కుమార్ తలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కు తరలించారు. ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి కూతురు సిరి ఉంది. మృతుడి భార్య సింగారపు రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేస్తాం



**తొర్రూరు, ఫిబ్రవరి 8 (జనంసాక్షి)** :తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఈ రోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్థానిక ఆర్టీసీ డిపో దగ్గర నుండి మొదలై బస్టాండ్ మీదుగా అన్నారం రోడ్డు,సాయినగర్,దుబ్బ తండా అంబేద్కర్ సెంటర్, మున్సిపాలిటీ ఏరియా నుండి భీరప్ప నగర్,మేయిన్ రోడ్డు బీజేపీ పార్టీ ఆఫీస్ వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ప్రజలతో మమేకమై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారని ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల దృక్పథం స్పష్టంగా కనిపిస్తోంది అని తెలిపారు. ఈఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈర్యాలీలో బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సహ ఇంఛార్జి జలగం రంజిత్, వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పూసాల రజితశ్రీమాన్, పల్లె కుమార్,తూర్పాటి సాయి ముకేష్,తూర్పాటి సారయ్య,పైండ్ల రాజేష్,గట్ల శ్రావణి భరత్, మంగళపల్లి యాకయ్య,గంధం శ్యామల రాజు,అలిసేరి సునితా రవిబాబు,జలగం రవి,కాగు నవీన్,రాయపురం సుష్మ రాజకుమార్, కాసోజు ఉమారాణి శ్రీనివాస్,చెన్నోజు శ్రీధేవి విజయ్ కుమార్,కొలుపుల శంకర్, నడిగడ్డ సందీప్ లతో పాటు భాగాల నవీన్ రెడ్డి,రంగు రాములు, రచ్చ కుమార్,నూనె అనిల్, గట్టు రాంబాబు,కట్టోజు భాస్కరా చారి,దుంపల సంపత్, రాపాక ప్రశాంత్,నిరంజన్ రెడ్డి,గడల శేఖర్,నూకల నవీన్, కొండా యాకన్న, పెండ్యాల గణేష్,శీలం శ్రీనాథ్,దేవరాజు, పాల్గొన్నారు.

## ఓ సీటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా జోగు చంద్రశేఖర్



**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని ఓసిటి రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో జోగు చంద్రశేఖర్ 267 ఓట్లు పొంది 52 ఓట్ల మెజారిటీ తో అధ్యక్షులు గా,శ్రీ బొబ్బల శ్రీనివాస రెడ్డి 224 ఓట్లు సాధించి 19 ఓట్ల మెజారిటీ తో ప్రధాన కార్యదర్శిగా , బజ్జురి వేణుగోపాల్ 240 ఓట్లు సాధించి, 01 ఓటు తో కోశాధికారిగా గెలుపొందారు. ఎలక్షన్ ఆఫీసర్స్‌గా వల్లాల మధుసూదన్ ,ఓలం ఉపేందర్ , సదానందం , వీరా రావు వ్యవహరించారు ఈ సందర్భ ంగా గెలుపొందిన వారిని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.

## ముల్కనూర్‌లో శ్రీ మల్లికార్జునస్వామి

# దేవస్థానానికి రూ.1,16,000 విరాళం

### విరాళాం అందించినవారు దొంగల కొమురయ్య,శ్రీనివాస్



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానానికి కీ.శే. దొంగల వెంకటరాజం--యాదమ్మ దంపతుల స్మారకార్థంగా వారి కుమారులు కొమురయ్య, శ్రీనివాస్ రూ.1,16,000 నగదు విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ విరాళాన్ని స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల కోసం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు మాట్లాడుతూ,ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందించిన దొంగల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. గుడి నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామస్థులు భక్తులు దాతలు తమకు తోచిన విధంగా విరాళాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని దేవస్థానం కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సమ్మక్క- సారక్క ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, రాజు,మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్,ఏఎస్ఐ దొంగల మొగిలి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు




**కడెం, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన సాధుల నాగరాజు తన పాస్పోర్ట్‌ను బస్‌లో ప్రయాణిస్తుండగా కోల్పో యాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... గత నెల జనవరి 31న సాధుల నాగరాజు తన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి బాధానకుర్తి నుండి ఖానాపూర్ కు బస్ లో వెళుతున్న సమయంలో మార్గమధ్యలో తన ా 7656679 నెంబర్ గల ఒరిజినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగిందని తెలిపాడు. పాస్పో ర్ట్ కోల్పోయిన అనంతరం ఆ నాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదని అన్నాడు. సోషల్ మీడియా తదితర వాటిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదని ఎవరికైనా దొరికినట్లైతే తనకు అందజేయాలని, కి తగిన పారితోషికం కూడా ఇస్తానని ప్రాదేయపడ్డాడు. పా స్పోర్ట్ అధికారులు స్పందించి మళ్లి తనకు కొత్త పాస్పోర్ట్ ఇ ప్పించాలని సాధుల నాగరాజు అధికారులను కోరాడు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. మండలంలోని పాత ముగ్దంపురం గ్రామానికి చెందిన తాళ్లపెల్లి సారంగం గౌడ్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. అతని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మోకుదెబ్బ రాష్ట్ర సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, చెన్నారావుపేట మండల మోకుదెబ్బ అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, పాత ముగ్దంపురం సర్పంచ్ ననుమాస కర్ణాకర్ గౌడ్, గండు రవి గౌడ్, సొల్తీ సునిల్ గౌడ్, అనిల్ గౌడ్, మచ్చిక మల్లికార్జున్ గౌడ్, గుర్రం కృష్ణమూర్తి గౌడ్, దొంతి సంతోష్ గౌడ్, గోడిశాల విజేందర్ గౌడ్, మచ్చిక రమేష్ గౌడ్, మూల సుదర్శన్ గౌడ్, చక్రపాణి గౌడ్, మచ్చిక భద్రసేన గౌడ్, తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, శీలం సత్య నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## కొప్పూరులో క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

### ఫస్ట్ ప్రైజ్‌ను కైవసం చేసుకున్న కొప్పూర్ జట్టు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవంపల్లి మండలం కొప్పూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లు ఉత్సాహభరితంగా ఆదివారం ముగిశాయి.గ్రామ యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో అనేక జట్లు పాల్గొని ప్రతిభ కనబర్చాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో కొప్పూర్ క్రికెట్ జట్టు విజేతగా నిలిచి ఫస్ట్ ప్రైజ్ షీల్డ్‌ను కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ చేతుల మీదుగా విజేత జట్టుకు షీల్డ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు సభ్యులు మాట్లాడుతూ, స్థానిక ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు తమ జట్టుకు ప్రోత్సాహం అందిస్తూ రూ.10,000 నగదు సహాయం చేయడం క్రీడాకారులకు ఎంతో ఉత్తేజాన్నిచ్చిందని తెలిపారు.యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఆమె చూపిన ఆసక్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు మాట్లాడుతూ,గ్రామ యువత క్రీడల్లో రాణించడం గర్వకారణమని భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు తగిన సహకారం అందిస్తామని తెలిపారు.యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు యువకులు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజేత జట్టును అభినందించారు.

## జిల్లా స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక



**మంగపేట ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** సీఎం కప్ రెండవ విడత ఎడిషన్‌ను మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో ఆదివారం మండల స్థాయి క్రీడలను నిర్వహించగా క్రీడలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారిని పొదెం మేనక తెలిపారు. సీఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడల్లో పాల్గొనేందుకు కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట కాంప్లెక్స్ ల పరిధిలో నుండి సుమారు 200 మంది విద్యార్థులు క్రీడలకు హాజరయ్యారు. ఈ క్రీడలను (పీఈటి) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ నాగేందర్, వెంకటేశ్వర్లు, సుజాత, నరేష్, రమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించి క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని పొదెం మేనక, పీఈటీలు, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీధర్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతునీ కుటుంబానికి పరామర్శ

### మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పెద్దవంగర, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** పెద్దవంగర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య తాత ఈదురు ముత్తయ్య (95) అనారోగ్య కారణాలతో ఆదివారం మరణించారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిట్యాల గ్రామంలోని నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి



**పరకాల, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 10, 11వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు పిట్ట స్వప్న దేవేందర్, మార్త విక్రమ్ ల గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లజ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, పరకాల పట్టణం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ, ప్రజల సంక్షేమం, పరకాల భవిష్యత్తు బిఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయం వైపు బాసాని దయాకర్

### ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు



**పరకాల, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాసాని దయాకర్ విజయం వైపు దూసుకెళ్తున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వార్డులో సామాజిక సమీకరణాల నేపథ్యంలో దయాకర్ గెలుపు సులువు అనే వార్తలు వినిపి స్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విస్తృత ప్రచారం, వార్డు ప్రజల మద్దతుతో గెలుపు సులువు అనే భావన నెలకొంది. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనలో వార్డు నిర్లక్ష్యానికి అయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటగా పరకాల శాసనస భ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేశారనీ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వివరించారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కు, ప్రజల సమస్యల పరిష్కారా నికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ఎమ్మెల్యే రేవూరి ఆశీస్సులతో వార్డు అభివృద్ధి కొనసాగించడానికి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యం లో పట్టణంలోని 15, 21, 22వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ,మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ పరకాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు ఇప్పటికే గుర్తించారని,మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.బిఆర్ఎస్ హయాంలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి కొనసాగాలం టే టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా రద్దు అనేది విషప్రచారం

- జిల్లా ఎక్కడికి పోదు.. ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత మాది
- సీఎం రేవంత్ రెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రద్దు అనేది విషం ప్రచారమని, జిల్లా ఎక్కడికి పోదు.. ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెల్పూరు శివారు బహిరంగసభలో సీఎం మాట్లాడుతూ ఎన్టీఆర్ మొదట భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేశారని చెప్పారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారనే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవన్నారు. జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసిన తర్వాత దీని పైన ఆలోచన చేస్తామని, కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలని, తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తామని, సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాలిపైన కూర్చొబెట్టాలని తెలిపారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేసి కాంగ్రెస్ జెండాను మోయడం వల్లనే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని, ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులదని, వారికి నష్టం కల్గించే పనిచేయమని చెప్పారు. 217 డిస్మిస్ కార్మికుల సమస్యను కూడా ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని సీఎం తెలియజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 205 కోట్ల రుణాల చెక్ ను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలని, నిధులు మంజూరు చేసే బాధ్యత నాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చెల్పూరు బహిరంగ సభ అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి అయ్యారు. చాలాకాలం జీవిత కాలం పనిచేసినా, పార్టీ టికెట్ రాదని, పార్టీ టికెట్ రావడమే పెద్ద గుర్తింపు అని చెప్పారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తాం అన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని, టికెట్ రాని వాళ్ళ కు ఆవేదన ఉంటుందని, టికెట్ రానివాళ్లతో సమన్వయం చేసుకొని పోవాలని సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్ళను నిర్లక్ష్యం చేయవద్దని, టికెట్ రాని వాళ్ళను పార్టీ వదిలేయవద్దని, పార్టీ వాళ్లకు న్యాయం చేస్తుందని తెలిపారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని, సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కల్గించిన వాళ్లకు ప్రజలు ఓట్లు వేస్తారని, ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాలని, కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాలని, పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని సీఎం సూచించారు.

## నీళ్లు రాక రైతన్నల తిప్పలు



తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలువల నిండా పిచ్చి గడ్డి,కాలువ పొడవున గండ్లు పడి నీళ్ళు వృధాగా ఎటో వెళ్లిపోతున్నాయని,నీళ్ల కోసం కాలువ చుట్టూ రైతులు పడిగపులు కాస్తున్నారు. అయినా పలు సమస్యల పై అధికారులకు తెలుపగా రెండు,మూడు రోజుల పడుతుందని కాలయాపన చేస్తున్నారని తెలియజేశారు.అధికారులు త్వరగా స్పందించి మా రైతులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ముదిరాజ్ వార్డ్ మెంబర్లకు సన్మానం



**నెక్కొండ, ఫిబ్రవరి 8 (జనవరి సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఎలక్షన్ లో వార్డు మెంబర్లుగా గెలిచిన ముద్రబోయిన శ్రీకాంత్ యాట శ్రావణి- వినీత్, మౌటం మౌనిక - కృష్ణంరాజు, చొప్పరి జ్యోతి- శ్రీకాంత్ లను సన్మానించిన ముదిరాజ్ సంఘం మండలం అధ్యక్షులు తోట సాంబయ్య, కుల పెద్దలు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి సంకినేని రాజు,జంగం స్వామి, దుర్గాల కనకయ్య యాట ఉప్పలయ్య, చొప్పరి సూరయ్య చొప్పరి సమ్మయ్య, దుండి రాజు, దుండి మల్లయ్య, దుండి రాజేందర్, దుండి రణధీర్, చొప్పరి దూడయ్య, సందెనబోయిన, రవి కొమ్మాలు పెండ్యాల రాజశేఖర్, సందెలమైన సాయి, యాట నరేష్ చొప్పరి రాజకుమార్, చొప్పరి మధు, దుండి నిరంజన్,వీరన్ కుమార్,రాజ్ కుమార్ యాట యాకయ్య, యాట రాజేందర్, దుర్గయ్య ఐలయ్య తోట మురళి తోట భాస్కర్ తోట కుమార్, సోనబోయిన సంపత్, మట్టపల్లి సారంగపాణి, సురేందర్ సంకినేని ఉప్పలయ్య, చొప్పరి కృష్ణ, బిక్షం సురేష్, మరియు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాటు జరగకూడదు

**నర్సంపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద. ఆదివారం అన్నారు

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించి, పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా, సామగ్రి పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, సీబీసీడీఓ పుష్పలత, మున్సిపాలిటీకమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో సీఎం సభ సక్సెస్

### పోలీసుల భారీ బందోబస్తు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పోలీసుల భారీ బందోబస్తు మధ్య ఆదివారం భూపాలపల్లి జిల్లాలో సీఎం సభ సక్సెస్ అయింది. సీఎం పర్యటనకు ముందస్తు వ్యూహంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భూపాలపల్లి సభ ప్రాంగణం వద్ద మొత్తం 1100 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, బందోబస్తు పర్యవేక్షణలో భాగంగా 10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ భద్రతా చర్యలను సమన్వయం చేసి, అదనంగా బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, రోప్ పార్టీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయడంతో సభ సక్సెస్ అయింది.

### సీఎం రాకతో కాంగ్రెస్ లో నూతనోత్సాహం..

భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకుని సీఎం రావడంతో కాంగ్రెస్ లో నూతనోత్సాహం కనిపించించింది. సభా ప్రాంగణంలో నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు మున్సిపల్ బరిలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థులకు రెట్టింపు ఉన్నారు. సభలో సీఎం మాట్లాడిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. ఒక్కో మాట ఆలోచనలో పడేసింది. అధికారంలో ఉన్న అభ్యర్థులను గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారం అయి, అభివృద్ధి ముందుకు సాగుతుందనే సంకేతాలు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిచినంత ఊపు వచ్చింది. భూపాలపల్లికి సీఎం వచ్చి వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీ మరింత పదునెక్కి బలోపేతమైంది. మరో విషయం ఏమిటంటే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్తన్న తనకు అత్యంత సన్నిహితుడని, ఏ సమస్య ఉన్నా నిధులు మంజూరు చేస్తానని చెప్పడం ఆ పార్టీలో ఉత్తేజాన్ని నింపింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి08 (జనం సాక్షి) :** సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా పట్టణం లోని 33 వ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థి అడప శ్రీకాంత్ ను గెలిపించాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కుచాడి శ్రీహరి రావ్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, నిర్మల్ మాజీ చైర్మన్ అప్పాల గణేష్ లు భాగ్యనగర్ లో గడప గడపకు ప్రచారం చేసారు. భాగ్యనగర్ ఆంజనేయ స్వామీ ఆలయం లో పూజ నిర్వహించిన అనంతరం భాగ్యనగర్ లో కార్యకర్తలు ప్రజలతో శ్రీహరి రావ్ మాట్లాడుతూ అభివృద్ధి ని కాంక్షించు వారు కాంగ్రెస్ అభర్థులను బలపరచాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు వార్డ్ ఇంచార్జి బీరెల్లి భూమా రెడ్డి ఎర్రవోతు రాజేందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సోమా భీమ్ రెడ్డి సారంగాపూర్ చైర్మన్ అబ్దుల్ హది,కొట్టె శేఖర్, చించొలి వెంకట్రాంరెడ్డి,ఆకుల హరీష్, వంజర్ శ్రీనివాస్ రెడ్డి, నల్లుర్తి శ్రీనివాస్, పుదరి అరవింద్, చిట్యాల సత్తయ్య, ముదారపు గంగాధర్, రవి,మలక్ చించొలి రమేష్ స్వర్ణ మల్లేష్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ప్రభుత్వంపై హరీష్‌రావువి అసత్య ప్రచారాలు

### ఐఎన్టీయుసీ నాయుకులు జనక్ ప్రసాద్

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు హరీష్ రావు చేస్తున్నారని ఐఎన్టీయుసీ నాయకులు జనక్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణలు ఆవాస్తవం అన్నారు.గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల కష్టాన్ని దోచుకుందని, సిఎస్ఆర్ నిధుల సిద్దిపేట,సిరిసిల్లకు తరలించారని అన్నారు.

## ఫోటోగ్రాఫర్ రాజుకు ఇండియన్ బెస్ట్ వెడ్డింగ్ అవార్డు

### ఇండియన్ ఫోటోగ్రఫీ సొసైటీ చైర్మన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఫోటోగ్రఫీ పంతగాని రాజు




**మహదేవపూర్: ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :** మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఫోటోస్టూడియో నిర్వాహకులు పంతకాని రాజుకు జాతీయ ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ ఇయర్ ఆఫ్ ది అవార్డు 2025 లభించింది. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ గ్రాండ్ మాస్టర్,ప్రఖ్యాత ఫోటో ఆర్టిస్ట్, సిగ్మా ఫోటోగ్రఫి అకాడమీ ఇండియా వ్యవస్థాపకులు ఎంసి శేఖర్ నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పెస్టివల్ 2026 ఫోటో కాంటెస్ట్లో వివాహ వేడుకల ఆనందాన్ని తెలియజేసే నూతన వధూవరుల తలంబ్రాలు ఛాయాచిత్రానికి ఈ అవార్డు లభించడం విశేషం. హైదరాబాద్ లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ సొసైటీ ఛైర్మెన్ సి వి సత్యనారాయణ,ఫిల్మ్ ఛాంబర్ ఛైర్మెన్ తమ్మీ రెడ్డి భరద్వాజా,సిగ్మా అకాడమీ ఛైర్మెన్ జనార్ధన్,ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ నిర్వాహకులు అభిమన్యు రెడ్డి జే ఎన్ యూ ప్రిన్సిపల్. ఇప్పలపల్లి రమేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.